× × ×

చుక్కల్లో దూరాన
చూస్తున్న చంద్రుఁడు
చల్లగా నావింత చర్యఁ గన్గొన్నాఁడు?
ఏ! సౌఖ్యమొచ్చినా
ఏ! కష్టమొచ్చినా
ఏల! కోయీ దేహ
మింత కలవరపడుచును.

ఎచ్చోటి కేఁగినా
ఏది దర్శించినా
ఏల నా హృదిఁ బొంద
దింత సంతుష్టి!
ఏరీతిగా ప్రేమ
నేనాశించి జూనా
ఏలందో చదు ప్రేమ
ప్రేమసామ్రాజ్యం

ఎదిరియు! దలంపరా నిదగు వేదనతో పయికుబ్బుచుండు నా
హృదయ పరీమళోజ్వాలము నూహాలకందని నున్నతంబులో
కదనము గల్గలేదుకద? కాఱుతిదాయిని మద్హృదీశ్వరి
సదనము పట్టిపోదుగద? సౌరభ హీనము జేసి లోకముల్
అదె! బహుళోజ్వలప్రభలవద వాననమున్ చెలరేగి లోకముల్
విదలిచి గాల్చివేసి మదివీధుల చిందర జేసి మృత్యువై
వది! గద? జీవసంతతికి నాట్యము జేయుచునుంది; —నద్దియే
గద? హృదయేశ్వరీ మృదుంలగాత్రము సంస్పర్శాను రూపమున్
ఎల్లవ్రుఁడు నా హృదిని నదిసెగురుచుండు?
శ్రేణయ చే పశ్చియుంబొచు పంగచుంకు
"మద్హృదీశ్వరీ దజీవిత నాథు
వానలజ్వాల వేగతివాయువాడ?

---

# బలే ఆశ పెట్టారే

జె. వి. రమణారావు

నేను అప్పుడే ఆఫీసునుంచి వచ్చి బాగా చెమటపట్టటంవల్ల కోటు, షర్టు, తీసి చిలకకొయ్యకు తగిలించి 'అబ్బా' అనిఅంటూ యీజీచైరులో కూలబడ్డాను. రాత్రిసమయం సుమారు ఎనిమిది గంటలవుతుంది. తెఱచి యున్న కిటికీ గుండా వెన్నెల గదిలోనికి ప్రవహించుచున్నది.

బయటచంద్రుడు నక్షత్రగణముతో చేనీ లాకాశమనెడి సముద్రములో జలక్రీడలాడుచుండెను. బయట ఎంతో హాయిగానున్నది ఆవెన్నెలకు మలయ మారుతము జనులకు తోడై జనులకు ఎంతో వుత్సాహము పుట్టించుచుండెను భూమి యంతయు వెండిపూత బూయబడినట్లుండెను. చంద్రుడుతన నిజశీతల కిరణములతో వసుధాతలమున నమృత తుషారములను గురిపించుచుండెను. తూర్పుదిక్కున మాత్రము ఒక నల్లని మబ్బు యుండెను. నేను రెప్పవాల్చకుండా చంద్రుని సౌందర్యమును తిలకించుచుంటిని.

"ఏమండోయి! ఎంతసేపయింది వచ్చి? అదే తీరుగా రెప్ప వాల్చకుండా ఎవరిని చూస్తున్నారు? " అన్నది మాధురి.

నేను ఏమీ మాట్లాడలేదు. చంద్రుని సౌందర్యమును జూచుచున్న నేత్రములు యీమె ముఖమును జూచుటకు యిష్టపడలేదు.

"మాట్లాడకుండా చూస్తున్నారే? అని మాధురి నాదగ్గరకు వచ్చి నాభుజము మీద చేయి వేసి కిటికీలోనుంది బయటకు తొంగిచూచింది. ఆమె హస్తస్పర్శతో నాశరీరము గగుర్పాటు చెందింది. నాచేయి ఆమెభుజముమీదకి పోయింది

"నన్ను మీరు ఎందుకు పెండ్లాడేరండీ? అన్నది ముఖమునావైపుతిప్పి

"ఎందుకు పెండ్లాడనో నీకే తెలుసు" అన్నాను నవ్వుతూ.

"అలాంటప్పుడు మీరు పరస్త్రీల ... వివాహ సమయమందు అగ్నిసాక్షిగా ప్రమాణం చేశారే? మీరు యిలాంటి పనులు చేయవచ్చుగాని, మేము పరాయి మగవాడిని ఒకనిమిషం చూశామా అంటే ఎక్కడలేని అనుమానం పైగా కామినుల హృదయములు కనుగొనుట కమలగర్భునికైనా వశముగాదట — మేము విద్య నేర్చుకొనరాదట — మాకు స్వతంత్ర్య మీయరాదట —

"ఏమిటి మాధురీ? యీధోరణి! నేనిప్పుడేం చేశాను" అన్నాను చిరాకుతో

'మీకు వెధవధోరణిగానే వుంటుంది. సబ్ జడ్జీ గారికూతురు వెళ్ళుతుంటే కిటికీలోనుంచి రెప్పవాల్చకుండా జూస్తున్నారే.'

"బలే దానివే! చంద్రుణ్ణి చూస్తున్నాను.

'చంద్రుడిలాంటి రూపంగల దాన్ని చూస్తున్నారన్నమాట"

"బాగానే వుంది. మొత్తానికి పెద్ద అపవాదం వేశావునామీద.

'మొన్న నేను అరుగు మీదకూర్చుంటే అంతఆగ్రహపడ్డారే? నేను యిప్పుడు మీమీద అగ్రహపడొద్దూ' అన్నది చిరునవ్వు నవ్వుతూ.

నాకోటు జేబులోనుంచి మల్లెపూల దండతీసి మాధురిచేతిలో పెట్టాను.

ప్రణయకలహములు గల క్రొత్తదంపతులు ఒకరిని ఒకరు కొట్టుకొను ఆయుధముగా ఉన్నదే అన్నాను అతనుచేతిలోని పొడుగయిన పూలదండనుచూచి ...

"సరేగాని రేపుపాడ్యమినాడు మన రాముడి పుట్టినరోజు పండగ గదా? నెల్లూరు నుంచి మా చెల్లెల్ని తీసుకురాండి. చుట్టాలు లేకపోతే సరదాగా వుండదు.

ఆ! ఎందుకులెద్దూ? డబ్బుఖర్చు మాచెల్లెలు వస్తుంది. మీచెల్లెలికోసం నెల్లూరు వెళ్ళాలి.

పది రూపాయిలు ఖవరం. తీసుకొచ్చిన తర్వాత ఏదయినా చీరపెట్టకపోతే బాగా యుండదు. అదొక ఖర్చు.

"మావాళ్ళను తీసుకొని రావటానికి ఖర్చు ...ఖర్చు...అంటారు. మీవాళ్ళని నాలుగుసార్లు జులుకొక మాటు తీసుకురావడం ఖర్చుకాదు. మొన్న రాముడి భారసాల కొచ్చినప్పుడు మీ చెల్లెలికి బావమఱదికి పట్టుబట్టలు పెట్టడం ఖర్చుకాకుండాపోలు? మీ కొడుక్కి జీతమిచ్చి చదువుచెప్పించడం ఖర్చుకాదు కాబోలు? పెద్ద చెల్లెలికి గోవర్ధన గొలుసు చేయించడం ఖర్చుగాదు కాబోలు? మా చెల్లెల్ని తీసుకు రావటానికి వీటి అన్నిటికన్న ఎక్కువఖర్చు కాబోలు' నాకు పోరి కనుకను దానిమీద నాకు ప్రేమ ఉంటుంది. మీ కెందుకుంటుంది. తక్కువ నోములు నోచి ఎక్కువఫలాలు రమ్మంటే వస్తాయి? మా అన్నయ్య;......వదిన చూడండి ...... మా వదిన చెల్లెలు ఎప్పుడూ యిక్కడే ఉంటుంది. తల్లిలేని పిల్లగదా యని ఒకమారు తీసుకొచ్చి పదిరోజు లుంచు కోవడంచేత కాలేదు.

"ఏంయ్! ఏమిటీ గొడవ?"

"మీకు గొడవగానే వుంటుది"

మాధురి వెక్కి, వెక్కి ఏడవడం మొదలిడింది పాపం. ఆమెను జూచేటప్పటికి నాకు జాలివేసింది. రేపు ఉదయాన వెళ్ళి తీసుకొస్తాలే అని చెప్పేను ఆమెను దగ్గరకు లాక్కొని నావృత్తియంతో ఆమె భాష్పధారలను తుడిచాను.

మాధురి నేత్రములు విశాలముగా ఉండి చెవులకేసి పరుగెత్తుతుంట వనిన్నీ. ఆమె ప్రభాసితవిలసితమైన మల్లికాపరిమళము వంటిదనీ, ఆమె వక్షస్థలము విశాలమనీ, ఆమె అవయవములు పొష్టంగు ఉంటాయనీ ఆమె లో లాకులు స్త్రీహృదయంకంటె చంచలంగా ఉంటాయనీ, నేను మీకు చెప్తేఏపని గుటకలు కొట్టి సంతోషించే కంటే మీరు ఒక్కతడవ చూస్తారు వచ్చి చూస్తే నయం.

ఆరోజు రాత్రిపూట మాధురి రెండు, మూడు తడవలు లేచి గడియారం వంక చూడటం ఆరంభించింది కాని రైలు ఎంతసేపటికీ మూడుగంటలు కాదు. ఎల్లాగో మూడు కొట్టింది గడియారం ఫలహారాలు తయారు చేసి నన్ను లేపింది. బాగా చలగా ఉండటంవల్ల నాకు లేవబుద్ధి కాలేదు. చివరకు లేచి కాలకృత్యములు తీర్చుకొని బజారుకు వెళ్ళాను.

"ఏమండోయి! నిన్న చెప్పినది! నెల్లూరు వెళ్ళరూ" అంది మాధురి

"వెళ్తాలే ఇప్పుడేమితొందర?

"బలేఆశపెట్టారే! నెల్లూరు వెళ్తారని ఫలహారాలు కూడా చేసిపెట్టాను" అన్నది నిరాశతో మాధురి.

---

## నీవు మా బావవే నా

కాకరపర్తి విశ్వనాధరావు తుల్యారామేశ్వరం

ఆవేళ ఆదివారం అవడంచేత నేనూ మా కాం తను వీధికి షికారుకు వెళ్ళి యింటివైపు తోవప